# నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

## మంచిర్యాల
## కుమ్రం భీం ఆసిఫాబాద్

గురువారం 23 నవంబర్ 2023
THURSDAY, NOVEMBER 23, 2023
MANCHERIAL
KUMURAM BHEEM ASIFABAD
పేజీలు PAGES : 12


### ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతయ్..

బెల్లంపల్లి, నవంబర్ 22 : ఎవుసానికి మూడు గంటల కరెంటు సరిపోదు. గా కరెంట్‌తో మూడు మడులు కూడా పారవు. ఇక 10 హెచ్‌పీ మోటరు బిగించుకుంటే రూ. లక్షకు పైగా ఖర్చు అయితది. ట్రాన్స్‌ఫార్మర్ల కెపాసిటీ సరిపోదు. ఇప్పుడు ఎక్కువగా బోర్లపైనే పొలాలు సాగుచేసుకుంటున్నరు. ఒకేమొకాన గంట పారితే ఊట మొత్తం పోతుంది. బోర్లు ఎండిపోతయి. ఏది ఎంత వాడాల్నో గంతే వాడాలి. 10 హెచ్‌పీ మోటరు పెడితే ప్రెషర్‌కు ఇప్పుడున్న పైపులన్నీ పగిలిపోతయి. అందరూ ఒకేసారి మోటర్లు వేస్తే ట్రాన్స్‌ఫార్మర్లపై లోడ్ పడి పేలిపోతయ్. ఇప్పుడున్న 24 గంటల కరంటే మంచిగుంది. గా కాంగ్రెసోళ్ల మాటలు పట్టుకుంటే మోసపోవుడే. ఏండ్లకేండ్లు పాలించి రైతుల బతుకులను ఆగం చేసిన్రు. ఇప్పుడు మళ్లా నాశనం చేద్దామని చూస్తున్రు. **- ఎమ్ ఉపేందర్, బెల్లంపల్లి**



### ధరణి ఎత్తేస్తే దళారుల రాజ్యమే..



జైపూర్, నవంబర్ 22 : కేసీఆర్ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణితో నిమిషాల్లో పనులైతన్నయ్. ధరణి తీసేస్తే రైతులు ఆగమైతరు. అంతకు ముందు పైరోలు తెలిసినోళ్లు భూములను తమ పేరు మీద మార్చుకునేటోడు. ధరణి తీసేస్తే అధికారుల ఇష్టారాజ్యం అయితది. ధరణిలో పొద్దుగాల రిజిస్ట్రేషన్‌కు పోతే మాపటేళ్లకు బుక్కు ఇస్తన్రు. ధరణి లేకముందు పహణీ, పట్టాపాసు బుక్కు తీసుకోవాలంటే తహసీల్దార్ కార్యాలయం చుట్టూరా తిరుగుతుండేటిది. ధరణి ఎప్పటికీ ఉండాల్సిందే. **-గుజ్జేటి చంద్రమౌళి, రైతు, బెజ్జాల**

# ..ఎందుకివ్వాలి ఒక్క చాన్స్

.. మధ్యపేజీలో



## గిప్పటికే పదకొండు సార్లిచ్చి నిండా మునిగినం..

- ఏం ఒరుగబెట్టిన్రు.. మమ్మల్ని అప్పుల పాలు జేసిన్రు..
- ఎవుసం వదిలేసి కుటుంబం అంతా కూలీలుగా మారినం..
- గిప్పుడేమో మళ్లా మూడు గంటల కరెంటని వస్తున్నరు..
- 10 హెచ్‌పీ మోటర్లు పెడితే లచ్చ ఖర్సయితది.. మీరిస్తరా..
- కాంగ్రెస్ నాయకులను ప్రశ్నిస్తున్న రైతన్నలు..

**'కాంగ్రెస్ నాయకులారా..** ఒక్క చాన్స్.. ఒక్క చాన్స్ ప్లీజ్ అంటూ వంగి వంగి దండాలు పెడుతున్నరు. ఒక్కసారి గతం గుర్తు చేసుకోండి.. గిప్పటికే పదకొండు సార్లు ఇచ్చాం.. ఏం వెలుగబెట్టిన్రు. మాకు ఒక్క పనిజేయలే. అసలు పట్టించుకోలే. పైగా కక్ష గట్టి ఎరువులు, విత్తనాలు, సామగ్రి ధరలు పెంచి అప్పులపాలు జేసిన్రు. కోలుకోలేని దెబ్బతీసిన్రు. ఎవుసం అంటేనే విరక్తి చెందేలా చేసిన్రు. ఏడు గంటల కరెంటిచ్చి సావులకు కారణమైన్రు. గిప్పుడేమో ఎలచ్చన్లు వచ్చినయని మూడు గంటలే సరిపోతదని సన్నాయి రాగాలు పలుకుతుండ్రు. అసలు మీది ఎద్దు, ఎవుసం తెలిసిన ముఖమేనా.. కేసీఆర్ సారు 24 గంటలు ఉచితంగా కరెంటివ్వడంతో వ్యవసాయం పండుగైంది. ప్రతి ఇల్లు ధాన్యపురాశులతో కళకళలాడుతున్నది. ఇగ, మనం వాడేది 3,5 హెచ్‌పీ మోటర్లే. మీరేమో 10 హెచ్‌పీ పెట్టుకోమంటున్నరు. 10 హెచ్‌పీ మోటర్లు మన వద్ద ఎవుసానికి ఎక్కడైనా వాడుతున్నరో చూపించున్రి. దానితో నష్టాలు తెలుసా? పెట్టుకోమనంగనే సరిపోతదా.. అవగాహన లేకుండా ఇంకోసారి మాట్లాడితే తగిన గుణపాఠం చెబుతాం.. మీరు గెలిచేది లేదు.. సచ్చేది లేదు..' అని రైతన్నలు కాంగ్రెస్ పార్టీపై నిప్పులు చెరుగుతున్నరు. ఈ క్రమంలో 'నమస్తే' ప్రత్యేక కథనం రైతుల అభిప్రాయాలతో..

**- మంచిర్యాల, నవంబర్ 22(నమస్తే తెలంగాణ ప్రతినిధి)**

# కాంగ్రెస్ 'కాలం'.. పదేండ్లు వెనక్కే..

## కౌలుదారు 'కాలమ్'తో రైతులకు అరిగోస తప్పదు..

.. మధ్యపేజీలో

- అధికారులు, కోర్టుల చుట్టూ తిరిగే దుస్థితి మళ్లీ రావొద్దు..
- రైతుల తలరాతలు మార్చే హక్కు ఇంకొకడికి ఎందుకియ్యాలే..
- పైరవీలు, కొట్లాటలు, గొడవలు మాకెందుకు?

**'కాంగ్రెస్ 'కాలం' వస్తే..** ధరణి రద్దయితది. డిజిటల్ రికార్డులు మాయమై రాత పుస్తకాలు ప్రత్యక్షమైతయ్. 31 కాలమ్స్ వస్తయ్. మళ్లా పటేల్, పట్వారీ వ్యవస్థ వస్తది. ఎవరు లంచమిస్తే వారి పేరుమీద భూములు పట్టాలైతయ్. రాత్రికి రాత్రే కౌలుదారు భూ యజమానిగా మారుతడు. ఈ విషయం భూ యజమానికి తెలియకుండానే జరిగిపోతది. ఇగ, కొట్లాటలు, గొడవలు మొదలై పల్లెలు రక్తపాతమవుతయ్. పైరవీకారులు పుట్టుకొస్తరు. పొలం పనులు వదిలి పెట్టి ఆఫీసులు, దళారుల చుట్టూ తిరగడానికే సరిపోతది. పదేండ్లు వెనక్కి వెళ్తం.' అని అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నరు. కాంగ్రెసోళ్లు ధరణిని రద్దు చేస్తే మేం వారి భరతం పడుతామని, బుద్ధి చెప్పి తీరుతామని శపథం చేస్తున్నరు. సీఎం కేసీఆర్ తీసుకొచ్చిన ధరణితోనే భూములకు రక్షణ ఉందని హ్యాపీగా తెలుపుతున్నరు. **- మంచిర్యాల, నవంబర్ 22(నమస్తే తెలంగాణ ప్రతినిధి)**

.. మధ్యపేజీలో


ప్రారంభోత్సవ ఆహ్వానము

తేది: 23-11-2023 గురువారం రోజున ఉ॥ 11-28 ని॥లకు సకల సౌకర్యాలతో ఆధునాతన హంగులతో

VASUDHA HOSPITAL

ఐ.బి.చౌరస్తా, లక్సెట్టిపేట్ రోడ్, మంచిర్యాల.
సెల్: 9127445566, 9127667788







No.1 Superspecialty Hospital in MANCHERIAL

ముఖ్య అతిథి : ప్రారంభకులు: పరమపూజ్య మాతాజీ తేజోమయి
ప్రెసిడెంట్ - శ్రీమాత ఆశ్రమము - హుబ్లి

ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న అతిథులకు, బంధుమిత్రులకు, శ్రేయోభిలాషులకు స్వాగతం..సుస్వాగతం...



SPECIALITY SERVICES
CATHLAB, 96 Slice CT Scan, Ultra sound Scan, Color Doppler, 2D Echo, TMT, Digital X-Ray, ECG, PFT, Bio-Chemistry, Pathology, Micro-Biology, Lab Investigations, Bronchoscopy, Endoscopy, Colonoscopy, Cystoscopy, Ureteroscopy, Pharmacy

నోట్: కార్డు అందని వారు ఇదే కార్డుగా భావించి ఆసుపత్రి ప్రారంభోత్సవానికి తప్పకుండా రావాలని కోరుకుంటున్నాము.

CATH LAB PRO IITPL   COMPLETE CARDIAC CARE

ఆహ్వానించువారు : వసుధ హాస్పిటల్ టీం...